క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: కాజీపేటలోని పలు ప్రాంతాల్లో ఈనెల 16న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని టీఎస్ ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డీఈ సాంబరెడ్డి తెలిపారు. వెస్ట్ సిటీ సబ్‌స్టేషన్ పరిధిలోని బాపూజీనగర్, జూబ్లీ మార్కెట్, వెస్ట్‌సిటీ ప్రాంతాల్లో ఉదయం 9నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఏబీవీపీ వరంగల్ విభాగ్ కన్వీనర్‌గా అయిత నిఖిల్



హన్మకొండ: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) వరంగల్ విభాగ్ కన్వీనర్‌గా అయిత నిఖిల్‌ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జానారెడ్డి తెలిపారు. విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాడుతున్న అయిత నిఖిల్‌ను వరంగల్ విభాగ్ కన్వీనర్‌గా నియమించినట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిఖిల్ మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని, ఏబీవీపీని మరింత పటిష్టం చేస్తానని తెలిపారు. తనకు ఈ బాధ్యతలు అప్పగించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

వృద్ధాశ్రమానికి నిత్యావసరాల అందజేత



మామునూరు: టీఎస్ఎస్పీ నాలుగో బెటాలియన్ 'డి' కంపెనీ అన్యువల్ రిఫ్రెషర్ కోర్సుల్లో భాగంగా ఖిలా వరంగల్ మండలం మామునూరు టీఎస్ఎస్పీ బెటాలియన్ కానిస్టేబుళ్లు.. పున్నేల్ క్రాస్ రోడ్డులోని కనకదుర్గా వృద్ధాశ్రమాన్ని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆశ్రమానికి వారు నిత్యావసర సరుకులను అందజేసి తమ సేవా దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ రమేష్, కానిస్టేబుళ్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పడిపూజలో పాల్గొన్న సీపీ



కాజీపేట రూరల్: కాజీపేట బాలాజీనగర్‌లో తేజావత్ కవిత – నవీన్ గృహంలో జరిగిన అయ్యప్ప స్వామి మహా పడిపూజా కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తన కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. గురువారం రాత్రి వైభవంగా జరిగిన మహా పడిపూజలో సీపీ పాల్గొని మాట్లాడుతూ అయ్యప్ప పడిపూజలో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో గురుస్వాములు బుర్ర జనార్దన్, యాకయ్య, పిల్లల కుమారస్వామి, విజయ్, శ్రీధర్, భద్రారెడ్డి, కాంతారావు, దండిగం సతీష్‌కుమార్, అర్చకులు ఉడతల శ్రీనివాస్ శర్మ, దేవయ్య శర్మ పాల్గొన్నారు.

సీఐటీయూలో చేరిక



హన్మకొండ: హనుమకొండలోని ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్న శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ కార్మికులు.. మెట్టు రవి ఆధ్వర్యంలో సీఐటీయూలో చేరినట్లు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ తెలిపారు. కనీస వేతనాలు, సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) జీఎంహెచ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా మెట్టు రవి, ముఖ్య సలహాదారుడిగా రాగుల రమేష్, అధ్యక్షులుగా కళావతి, ప్రధాన కార్యదర్శిగా ఏ.అనిల్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పుష్పమాల, ఉపాధ్యక్షులుగా విమల, కోమల, తిరుపతి, సహాయ కార్యదర్శులుగా షస్త్రక్ సాబేరా, కోశాధికారిగా రాజేశ్, కార్యవర్గ సభ్యులుగా స్వరూప, అనిల్, విజయ్, సంపత్, రాజు, అశోక్, పద్మ ఎన్నికైనట్లు రాగుల రమేష్ వివరించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థినుల ఎంపిక

శాయంపేట : ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు టేబుల్ టెన్నిస్ అండర్ –17, అండర్–14 విభాగాల్లో ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం శ్రీలత, పీఈటీ కరిత తెలిపారు. కరీంనగర్ జిల్లాలోని జీఎస్ అకాడమీలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు అండర్ –17 విభాగంలో 10వ తరగతి విద్యార్థినులు ఏ. భానుశ్రీ, జే.అర్చన, బీ.హారిక, 9వ తరగతి విద్యార్థిని ఎస్.అక్షయ, 8వ తరగతి విద్యార్థిని ఎస్.దీవెన, అండర్ –14 విభాగంలో 7వ తరగతి విద్యార్థి వీ.అక్షయ, సీహెచ్.సోని ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారిని ఉపాధ్యాయులు అభినందించారు.

పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి



హసన్‌పర్తి: నివాళులర్పిస్తున్న వాసవి క్లబ్ సభ్యులు



ఆర్ఎస్‌టీ రోడ్డులో ప్రకాశ్‌రావు, తదితరులు..

హసన్‌పర్తి: అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని వాసవి క్లబ్, హసన్‌పర్తి ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ చకిలం రాజేశ్వర్‌రావు ముఖ్యఅతిథిగా పాల్గొని పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాలకు స్ఫూర్తి పొట్టి శ్రీరాములు అని గుర్తుచేశారు. ఆంధ్ర రాష్ట్ర సాధనకు 58రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన ప్రాణత్యాగం చేసిన మహనీయుడు శ్రీరాములు అని కొనియాడారు. అనంతరం కళాశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. వాసవి క్లబ్, హసన్‌పర్తి అధ్యక్షుడు చిదర కరంచంద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ సునీత, క్లబ్ కార్యదర్శి శ్యాం సుందర్, కోశాధికారి పురవర్ధన్, జోన్ చైర్మన్లు అప్పని శంకర్, నాగమళ్ల సుధీర్, వెలగందుల భీష్మనాథం, మాధవశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో..

వరంగల్ చౌరస్తా: పొట్టి శ్రీరాములు వర్ధంతిని వరంగల్ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ గుండా ప్రకాశ్‌రావు హాజరై శ్రీరాముల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వరంగల్ ఆర్ఎస్‌టీ రోడ్డులోని పట్టణ వైశ్య భవన్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ప్రకాశ్‌రావు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోపునూరి వీరన్న, కార్యాలయ కార్యదర్శి మల్యాల వీరమల్లయ్య, నాయకులు కొండూరు శివప్రసాద్, గుండా మల్లికార్జున్, బోనగిరి రాజన్న, అయిత ప్రసాద్, అజయ్ కుమార్, ఎలిషాల ఆనంద్ కుమార్, లావణ్య, ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

వల్లభాయ్ పటేల్ ఆశయాలను కొనసాగించాలి



వల్లభాయి పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కాలనీవాసులు

హన్మకొండ: సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలను కొనసాగించాలని బీఆర్ఎస్ నాయకుడు చల్ల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. దేశ తొలి హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 73వ వర్ధంతిని హనుమకొండ హనుమాన్‌నగర్ –1లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వల్లభాయ్ చిత్రపటానికి కాలనీవాసులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తొలి ఉప ప్రధానిగా, తొలి హోంమంత్రిగా దేశాన్ని ఏకఖండంగా తీర్చిదిద్ది తమలో సమైక్య స్ఫూర్తిని నింపిన ఉక్కు మనిషి అని కొనియాడారు. కార్యక్రమంలో మొట్ల మనోహర్, శ్రీనివాస్, అనిశెట్టి వీరస్వామి, కుమార్ రెడ్డి, సిరిమల్లె రాజయ్య, ప్రవీణ్, చిర్ర శ్రవణ్, రాజ్‌కుమార్, వెంకటేష్, చందర్, అరుణ్, చిరంజీవి పాల్గొన్నారు.

మడేలయ్య ఉత్సవాలు ప్రారంభం



కాజీపేట: కాజీపేట 62వ డివిజన్ సోమిడి శివారులో నూతనంగా నిర్మించిన మడేలయ్య ఆలయంలో మూడు రోజుల పాటు జరగనున్న ఉత్సవాలు శుక్రవారం లాంఛనంగా ప్రారంభమయ్యాయి. శ్వేతార్క ఆలయ ప్రధాన అర్చకులు అయినవోలు రాధాకృష్ణ శర్మ, సాయికృష్ణ శర్మ జ్యోతి ప్రజ్వలన చేసి పూజలను ప్రారంభించారు. స్థానిక రజక సంఘం సభ్యుల ఆధ్వర్యంలో జరగనున్న ఉత్సవాల్లో మడేలయ్య, సీతాలమ్మ, ఈరమ్మ దేవతా విగ్రహాలను ఆదివారం ప్రతిష్ఠించనున్నారు. కార్యక్రమంలో ఎల్లంబట్ల క్రాంతికుమార్ శర్మ, త్రిగుళ్ల శ్రీనివాస్ శర్మ, రవీందర్ శర్మ, శ్రీనివాస్ శర్మ పాల్గొన్నారు.

దాడులను ధైర్యంగా తిప్పికొట్టాలి



మాట్లాడుతున్న ఏసీపీ సతీష్‌బాబు

మామునూరు: తమపై జరుగుతున్న దాడులు, అకృత్యాలను బాలికలు, మహిళలు ధైర్యంగా ఎదుర్కోవాలని సబ్ డివిజన్ ఏసీపీ సతీష్ బాబు సూచించారు. ఖిలా వరంగల్ మండలం బొల్లికుంట వాగ్దేవి ఫార్మసీ కళాశాల ఆడిటోరియంలో ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, క్రాంతికుమార్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కమల్‌యాదవ్ అధ్యక్షతన మహిళా హక్కులు, చట్టాలపై శుక్రవారం అవగాహన కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా ఏసీపీ మాట్లాడుతూ మహిళా చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలని చెప్పారు. బాధిత మహిళలు తక్షణ రక్షణకు 181 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ శ్రీలత, ఏఎస్సై వేణుగోపాల్ రెడ్డి, షీటీమ్ ఎస్సై విద్యాసాగర్, ఇందిర, ప్రభుత్వ లా కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఖుస్రూపాషా



న్యూశాయంపేట: ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రేవంత్‌రెడ్డిని కాజీపేట దర్గా పీఠాధిపతి, ఉమ్మడి రాష్ట్ర వక్ఫ్‌బోర్డు మాజీ చైర్మన్ ఖుస్రూపాషా హైదరాబాద్‌లోని సచివాలయంలో మాజీ మంత్రి షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎంకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం, మైనారిటీ సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించాలని కోరారు.

ఘనంగా కేవీ ఆవిర్భావ దినోత్సవం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎస్పీ గౌష్ ఆలం

కాజీపేట అర్బన్: కాజీపేట మండలం కడిపికొండ గ్రామంలోని పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కేవీ డైమండ్ జూబ్లీ ఆవిర్భావ దినోత్సవానికి ములుగు ఎస్పీ గౌష్ ఆలం ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. లక్ష్య సాధనకు ఇష్టపడి చదవాలని తెలిపారు. వేడుకల్లో భాగంగా క్రీడలు, వివిధ రంగాల్లో ఏర్పాటు చేసిన పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. యూత్ పార్లమెంట్ అబ్బుర పరిచింది. కార్యక్రమంలో కేవీ ప్రిన్సిపాల్ సుభాషిణి, ఉపాధ్యాయులు వెంకన్న, పూజ, శ్రీనివాస్, స్మిత పాల్గొన్నారు.

మరో ఇద్దరు బీసీలకు అవకాశం కల్పించాలి

కేయూ క్యాంపస్: రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి మంత్రివర్గంలో అత్యంత వెనుకబడిన వర్గాలకు అవకాశం కల్పించాలని బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరుణహరి శేషు కోరారు. ఈమేరకు సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ ద్వారా శుక్రవారం విజ్ఞప్తిచేశారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో ఆ లేఖను విడుదల చేసి మాట్లాడారు. గతంలో కేసీఆర్ మంత్రివర్గంలో నలుగురు బీసీలకు మంత్రులుగా అవకాశం కల్పించారని గుర్తుచేశారు. మంత్రివర్గ విస్తరణలో రజక సామాజిక వర్గానికి చెందిన ఈర్లపెల్లి శంకర్, బొందిలి సామాజిక వర్గానికి చెందిన మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్‌కు అవకాశం కల్పించాలని కోరారు.

పైడిపల్లిలో పేదల ఇళ్ల పునర్నిర్మాణం



ఇంటిని రామస్వామికి అందజేస్తున్న ట్రస్టీలు

వరంగల్: నగరంలోని 3వ డివిజన్ పైడిపల్లిలోని పేదలకు చెందిన 10ఇళ్లను రూ.1.50లక్షలతో పునర్ నిర్మించి వారికి అప్పగించినట్లు శివానంద గురు కల్చరల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ త్రిపురనేని గోపీచంద్ తెలిపారు. పైడిపల్లిలో మరమ్మతులతో పునర్మించిన ఇళ్లను యజమానుల్లో ఒకరైన ముంజ రామస్వామి దంపతులకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరానికి సమీపంలోని పైడిపల్లి గ్రామంలో ఎక్కువ మంది ప్రజలు ఇప్పటికీ పేదరికంలో ఉన్నారని తెలిపారు. వారి పాత ఇల్లు కూలిపోతే మరమ్మతులు చేసుకునే స్తోమత లేకపోవడంతో ట్రస్టు ఆధ్వర్యంలో నిధులు సమకూర్చి పునర్ నిర్మించి అప్పగించినట్లు వివరించారు. గురువు శివానందమూర్తి 95వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని గ్రామ ప్రజలందరికీ మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ట్రస్టీలు బండారు సాయినారాయణ, మాదారపు సదాశివుడు, గందె ఉమాశంకర్, కొడిమెళ్ల విజయ్‌కుమార్, గొన్కుల సుదర్శన్, జన్ను రంజిత్, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

మై భారత్ పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకోవాలి

కాళోజీ సెంటర్ : నెహ్రూ యువ కేంద్ర సంఘటన్, యువజన సర్వీసులు, క్రీడల మంత్రిత్వ శాఖ ప్రధాని నరేంద్రమోదీ మైభారత్ పోర్టల్‌ను ప్రారంభించినట్లు వరంగల్ జిల్లా యువజన అధికారి అన్వేష్ చింతల ఒక ప్రకటలో తెలిపారు. యువతీయువకులు, విద్యార్థులు, యువజన సంఘాల ప్రతినిధులు మొబైల్ నంబర్‌తో https// mybharat.gov.in పోర్టల్‌లో రిజిస్టర్ కావాలని పేర్కొన్నారు.

నేడు ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్

కాళోజీ సెంటర్ : జపాన్‌లోని స్పెసిఫైడ్ స్కిల్ వర్కర్స్ కింద పనిచేసేందుకు అర్హత గల హోటల్ మేనేజ్‌మెంట్ సిబ్బందికి శిక్షణ, నియామకం కోసం శనివారం ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు వరంగల్ జిల్లా ఉపాధి అధికారి ఎస్.మాధవి ఒక ప్రకటనలో తెలిపారు. ములుగు రోడ్డు సమీపంలోని ఐటీఐ ప్రాంగణంలో ఉన్న జిల్లా ఉపాధి అధికారి కార్యాలయంలో డ్రైవ్ ఉంటుందని పేర్కొన్నారు, వివరాల కోసం 7893566493, 9849639539, 9100798204 నంబర్లలో సంప్రదించాలన్నారు.

19న జెడ్పీ స్థాయీసంఘాల సమావేశాలు

వరంగల్ : జిల్లా పరిషత్ స్థాయీసంఘాల సమావేశాలు ఈనెల 19న ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు జెడ్పీ సీఈఓ జి.రాంరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 2, 3, 5, 6 స్థాయీసంఘాల సమావేశాలు ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకు, 4వ స్థాయీ సంఘం సమావేశం ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, 7, 1 స్థాయీ సంఘాల సమావేశాలు మధ్యాహ్నం 12.30 నుంచి 2.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

విద్యాసామర్థ్యాలు పెంపొందించాలి

కాళోజీ సెంటర్ : విద్యార్థుల్లో విద్యా సామర్థ్యాలను పెంపొందించాలని పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ అధికారులకు సూచించారు. హైదరాబాద్ నుంచి పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన, ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రాధారెడ్డితో కలిసి కలెక్టర్లు, డీఈఓలతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

సీపీ, డీజీపీలకు ఫిర్యాదు



సీపీ, డీజీపీకి ఎక్స్‌లో ట్వీట్ చేసిన రాజు

వరంగల్: 'గస్తీకి.. సుస్తీ' శీర్షికన శుక్రవారం 'సాక్షి'లో ప్రచురితమైన కథనంపై నగరంలోని లేబర్ కాలనీకి చెందిన దేవ్ నూరి రాజు వరంగల్ పోలీసు కమిషనర్, తెలంగాణ డీజీపీలకు 'ఎక్స్' (ట్విట్టర్)లో ట్వీట్ చేశారు. రాత్రి వేళల్లో వరంగల్ రైల్వేస్టేషన్, బస్టాండ్‌లతో పాటు నగరంలోని సమస్యాత్మక ప్రాంతాల్లో పెట్రోలింగ్ నిర్వహించాలని కోరారు.

మంత్రులకు అభినందనల వెల్లువ



కాజీపేట: మంత్రి కొండా సురేఖను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు



రాజనర్సింహను సన్మానిస్తున్న ఆర్‌బీఎస్‌కే వైద్యుల అసోసియేషన్ సభ్యులు



శ్రీనివాస్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎమ్మెల్యే నాయిని



సురేఖకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న చందర్, తదితరులు

ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డికి శుభాకాంక్షలు



శుభాకాంక్షలు తెలుపుతున్న ఈఈయూ నాయకులు



మొక్క ఇస్తున్న ఎస్టీ ఉద్యోగుల సంఘం నాయకులు

హన్మకొండ: టీఎస్ ఎన్పీడీసీఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన కర్నాటి వరుణ్‌రెడ్డిని ఉద్యోగ సంఘాల నాయకులు కలిశారు. హనుమకొండ నక్కలగుట్టలోని ఎన్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో ఆయనను టీఎస్ ఈఈయూ –327 ఎన్పీడీసీఎల్ శాఖ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు తులసి శ్రీమతి, సదయ్య, ఓదేలు, విద్యుత్ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం కంపెనీ అధ్యక్షుడు వాలు నాయక్, కార్యదర్శి అజ్మీరా శ్రీరాం నాయక్, తెలంగాణ ఎస్సీ, ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఎన్పీడీసీఎల్ శాఖ కార్యదర్శి బక్క దానయ్య, ఉపాధ్యక్షుడు రౌతు రమేష్, సంఘం నాయకులు, వివిధ అసోసియేషన్ల నాయకులు శుక్రవారం వరుణ్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం, మొక్క అందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్సీ వర్గీకరణ సాధనకు సిద్ధం కావాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

హన్మకొండ: ఎస్సీ వర్గీకరణ సాధనకు మాదిగలు సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ – టీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఇల్లందుల రాజేష్ ఖన్నా పిలుపునిచ్చారు. ఈమేరకు మాదిగల చలో ఢిల్లీ కరపత్రాలను హనుమకొండలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నాయకులు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజేష్ ఖన్నా మాట్లాడుతూ ఈనెల 21న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఎస్సీ వర్గీకరణ సాధనకు జరగనున్న ధర్నాకు మాదిగలంతా తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ – టీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేడ స్వామి, రాష్ట్ర కార్యదర్శి బొచ్చు మొగిలి, నాయకులు అంబాల చక్రపాణి, పాడిశెట్టి ప్రతాప్, పోగుల రాకేష్, తీగల సుధాన్, యశ్వంత్, రూపస్, కొడవటి తిరుపతి, జయాకర్, కొమ్ముల నాగేష్, గిన్నారపు అనిల్ కుమార్, పీ.సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలే ఉద్యమ కేంద్రాలుగా మారాలి

హన్మకొండ: ఎస్సీ వర్గీకరణ సాధన దిశగా గ్రామాలే ఉద్యమ కేంద్రాలుగా మారాలని మహాజన సోషలిస్టు పార్టీ జాతీయ నాయకులు మంద కుమార్‌మాదిగ, వేల్పుల సూరన్న పిలుపునిచ్చారు. హనుమకొండ నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్‌లో ఎమ్మార్పీఎస్, మహాజన సోషలిస్టు పార్టీ, అనుబంధ సంఘాల హనుమకొండ జిల్లా స్థాయి విస్తృత స్థాయి సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 17నుంచి ఎమ్మార్పీఎస్, మహాజన సోషలిస్టు పార్టీ, అనుబంధ సంఘాల కమిటీల నిర్మాణాన్ని గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు చేపట్టాలని సూచించారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్, నాయకులు గంగారపు శ్రీనివాస్ మాదిగ, శంకర్ మాదిగ, బొడ్డు శాంతిసాగర్ మాదిగ, ముక్కెర ముకేష్ మాదిగ, బండారి సురేందర్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.